**భార్యను విడిచినవాడు క్రైస్తవుడే కాడు!** **విశ్వాసులూ ! మీ బోధకుని పరిస్థితేంటి?!**
వాక్యానుసార వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో -బ్రదర్ వైకెయార్




(మొదటిపేజీ తరువాయి) అయినా ఆయాదేశాలు వాటికి సంబంధించిన మానవ జాతులు లయం కాలేదని మనం ఎరుగుదుము. చరిత్రలో మనదేశానికున్న ప్రాముఖ్యతేంటంటే... క్రీస్తుపూర్వం నుండి క్రీస్తుశకం ఇప్పటివరకు దేశ విస్తీర్ణం పెంచుకొనేందుకు ఇతర దేశాలతో మనదేశం యుద్ధం చేయలేదు. అలా చేసి దురాక్రమణ చేసినట్లు చరిత్రలోనూ కానరాదు. ఇది మనదేశ ప్రజల ఆధ్యాత్మిక చింతనను పరుల యెడలను, వారిస్వాస్థ్యముల యెడలను మనకు గల గౌరవాన్ని ఆ విషయం లోకానికి చాటిచెబుతుంది. అట్టి దేశంలో మనల్ని జన్మింపజేసిన దేవునికి స్తోత్రము. సృష్టి లయమవాలన్నా, మానవజాతి లయమవాలన్నా అది ఒక్క పరమాత్మునివల్లే అవుతుందని బైబిలు చెబుతుంది.

ఏమియు విడవకుండ భూమిమీదనున్న సమస్తమును నేను ఊడ్చివేసేదను. ఇదే యెహోవా వాక్కు; మనుష్యులనేమి పశువులనేమి నేను ఊడ్చివేసెదను; ఆకాశాపక్షులనేమి సముద్ర మత్స్యములనేమి దుర్జనులనేమి వారు చేసిన అపవాదములనేమి నేను ఊడ్చివేసెదను; భూమిమీద ఎవరును లేకుండ మనుష్యజాతిని నిర్మూలము చేసెదను; ఇదే యెహోవా వాక్కువ మహా జలప్రళయంతో ఈ భూమి నాశనమయిందని అనేక దేశాల్లో దీనికి ఆధారాలు లభ్యమవుతున్నట్లు ఈ మధ్యకాలంలో తరచూ వింటున్నాం.

ఇందుకు చాలా మతాలకు సంబంధించిన గ్రంథాల్లో కూడా ఆధారాలున్నాయని తెలుస్తుంది.

ఇదే విషయాన్ని క్రైస్తవేతర ఆధ్యాత్మిక వాదులు కూడా చెబుతుంటారు. మునుపటి చరిత్రలో కూడా దీనికి నిదర్శన ముందంటున్నారు. ఏదేమైనా ఆధ్యాత్మిక వాదులైనా, శాస్త్రవేత్తలైనా ఈ విషయాన్ని ఏకగ్రీవంగా ఒప్పుకుంటున్నారు. అందువల్ల భూమి పూర్వకాలంలో జలప్రళయానికి లోనైందన్నది నిజం. జలప్రళయాలైనా, అగ్ని పర్వతాలు బ్రద్దలగుటైనా ప్రకృతివల్లే సంభవం. ప్రకృతి సంభవాలైన వీటివల్ల మానవజాతైనా, సృష్టైనా సమూల నాశనం జరిగి లయమగుటకు అవకాశముంది. జల ప్రళయాన్ని గూర్చి బైబిలేమంటుందో చూద్దాం.

*సముద్రజలములను పిలిచి వాటిని భూమి మీద ప్రవహింపజేయువాడును ఆయనే★*

చూశారా! దేవుని శక్తిని బైబిలెలా తేటతెల్లం చేస్తుందో! భూగోళాన్ని నాశనం చేయగల అణుబాంబులు తగినన్ని దేశాలవద్ద ఉన్నాయని, అవి పేలితే భూప్రపంచం భష్మీపటలం కాకతప్పదని చెబుతుంటారు. ఇది జరిగేపనికాదని మనం విశ్వసించవచ్చు. ఎందుకంటే ప్రజలకు తెలుసు... అదే జరిగితే ఎవరూ మిగలరని. కాబట్టే అనుదినం ప్రపంచంలో గల దేశాలు ఒకదాన్ని మరొకటి గమనిస్తూనే ఉన్నాయి. తగిన హెచ్చరికలు చేస్తూ కట్టడి చేస్తున్నాయి.

కట్టడికి లొంగని దేశాన్ని మిగతా కొన్ని దేశాలు ఏకమై లొంగ దీస్తున్నాయి. ఇది ఇంతవరకు జరిగిన చరిత్ర. ఇక ముందు కూడా జరిగేదిదేనని మనం తలంచవచ్చు. మనలో మనం కట్టడి విధించుకొని సృష్టిని, తద్వారా మనల్ని, లయం కాకుండా కాపాడుకొంటున్నాం. కానీ సృష్టే మనపై సునామీగానో, జల ప్రళయంగానో, అగ్నివడగండ్ల గానో దేవునికి మనపై గల కోపం వలన తిరిగబడితే మన పరిస్థితేంటి? వాటినెలా కట్టడిచేయగలం. భూకంపాలొస్తే ఎలా తప్పించుకోగలం? దాన్నెలా కట్టడి చేస్తాం? ఆలోచించండి! లేదా దేవుని వాక్యం మనమెలా రక్షింపబడతామో చెబుతుంది చదవండి....

*విధి నిర్ణయము కాకమునుపే యెహోవా కోపాగ్ని మీ మీదికి రాకమునుపే కూడిరండి. దేశములో సాత్వికులై ఆయన న్యాయ విధులననుసరించు సమస్త దీనులారా, యెహోవాను వెదకుడి; మీరు వెదకి వినయము గలవారై నీతిని అనుసరించిన యెడల ఒకవేళ ఆయన ఉగ్రత దినమున మీరు దాచబడుదురు.* ★

మనలో మార్పుకనబడకపోతే, దేవకృపకు పాత్రులుగా మారకపోతే జరిగేనష్టాన్ని అంచనా వేయగలమేగాని అడ్డుకోలేము. ఎందుకంటే భూకంపం వచ్చి లయం చేసిన తర్వాత దాని తీవ్రత రిక్టర్ స్కేలుపై ఎంతుందో చెప్పగలం. ఎంతమంది క్షతగాత్రులయ్యారోనని లెక్కలు కడుతున్నాం. మరెంతమంది ప్రాణాలు పోగొట్టుకున్నారో ఎంతమంది నిరాశ్రయులయ్యారో తేల్చి చెబుతున్నామేగాని నివారించలేకపోతున్నాం. ప్రస్తుతం అటువంటి జ్ఞానం మనిషికి ఇంకా అందలేదని చెప్పవచ్చు. ప్రకృతి భీభత్సాన్ని అరికట్టాలంటే దేవుడే శరణ్యం. ప్రకృతి ద్వారా లయమగుతున్నప్పటికంటే లయమవకముందే లయకర్తయైన దేవుని వేడుట సమంజసం.

ఈ విషయం ఆధ్యాత్మిక నాయకులెందరో మనకు ప్రతిదినం అనేక విధాలా విన్పిస్తూనే ఉన్నారు. దేవుని స్వరూపాలైన మనుష్యులు లయమగుట దేవునికిష్టమా? కాదనే చెబుతుంది బైబిలు. మనుష్యులు తమ దుష్ట తలంపులు విడిచి నీతి న్యాయములననుసరించి జీవించాలంటుంది. ఆలాగున మనం జీవిస్తే లయకర్తయైన దేవుడు మనల్ని అనుక్షణం కాపాడతాడని బైబిల్లో అనేక వచనాలు సాక్ష్యమిస్తుంటాయి. దేవుని శక్తిని, జ్ఞానమును, సంకల్పమును, ఆసక్తిని, మనస్సును ఆయన కుమారునిగా క్రైస్తవులచే కొలువబడుచున్న యేసుక్రీస్తు బయల్పరచినట్లు మరెవరూ బయల్పరచలేదని క్రైస్తవపండితుల నమ్మకం. మనుష్యులు లయం కాకుండుటకై బైబిల్లోనున్న మరి కొన్ని వచనాలు చూద్దామా మరి......

*నీ తండ్రి అన్న పానములు కలిగి నీతి న్యాయముల ననుసరించుచు క్షేమముగా ఉండలేదా? అతడు దీనులకును దరిద్రులకును న్యాయము తీర్చుచు సుఖముగా బ్రతికెను. ఆలాగున చేయుటే నన్ను తెలిసికొనుట కాదా...*★

దేవుని తెలుసుకొనుటను గూర్చిన వివరణే పై వాక్యంలో వ్రాయబడింది. ఆలాగున చేయువారందరికి దేవుడెవరో తెలిసిపోతుందని లేఖనాన్ని బట్టి గ్రహించగలం. 'దేవుని గూర్చి తెలుసుకున్నవారు దెయ్యపు క్రియలు చేయగలరా? చేయలేరు'. కాబట్టి దేవున్నెరగాలంటే పై వాక్యం కొంత మాత్రమే వివరిస్తుంది. ఇది బైబిలు థియరీ. మరికొంత ఎక్కడుందో చూద్దాం......

*మనుష్యుడా యేది ఉత్తమమో అది నీకు తెలియజేయబడియున్నది. న్యాయముగా నడుచుకొనుటయు, కనికరము చూపగోరుటయు, దీనమనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు, ఇంతేగదా యెహోవా నిన్నడుగుచున్నాడు.* ★

ప్రియులారా! పై లేఖనం చూస్తే దేవుడు మన నుండి కోరేది ఎంతసులువో అనిపిస్తుంది కదా! వాటిని ఆచరించుటవల్ల దేవునికేమి ప్రయోజనం? ప్రయోజనమంతా మనకే కదా! మనమంతా ఒకరియందొకరు పై లేఖనాల్లోవలే ఆధరణ కలిగి జీవిస్తే మనమెంతో సంతోషంగా జీవించగలం. తద్వారా మన తండ్రియైన దేవుడు ఆనందించగలరు. తన పిల్లలు సుఖశాంతులతో ఆనందంగా ఉంటేనే కదా ఏ తండ్రైనా సంతసించేది. కాబట్టి మనుష్యులందరు అలాగున జీవించాలంటే దేవుని వాక్యాన్ని మనం ప్రార్థిస్తూ ప్రకటించుట తప్పనిసరి. అలా దేవుని ఉద్దేశాలను మన బ్రతుకుల్లో నెరవేర్చుకొనుటకు ప్రయత్నిస్తూ సఫలులమవుదాం. నేడు కొన్ని దేశాలు అనేక దుశ్చర్యలకు లోనగుతున్నాయి. తద్వారా ఆయా దేశప్రజలు మానసిక క్షోభను అనుభవిస్తున్నట్లును మనకు తెలుసు. అట్టి బయాక్రాంతమగుస్థితికి మన దేశం రానందుకు దేవుని స్తుతిద్దాం. దేవుడు మన దేశం యెడల చూపుతున్న కృపనుబట్టి మరెక్కువ సువార్త ప్రకటిస్తూ ప్రార్థిద్దాం. దేశాలు కష్టాలు పాలగుటకు కారణంగా బైబిల్లో వ్రాయబడిన లేఖనాల్ని ఎలుగెత్తి చాటుదాం...

ప్రచురిద్దాం. అవి చదివి, లేక విని, గ్రహించి, ఆయా ప్రజలు మార్పుచెందునట్లు ప్రార్థిద్దాం.

దేశం క్షేమస్థితి పొందేందుకు గల ఓ కారణాన్ని చెబుతున్న దైవోక్తిని చదవండి..

*నరపుత్రుడా ఏ దేశమైతే విశ్వాసఘాతుకమై నా దృష్టికి పాపముచేసినదో దానికి నేను విరోధినై ప్రాణాధారమగు ఆహారము లేకుండజేసి కరువు పంపించి మనుష్యులను పశువులను నిర్మూలము చేయుదును.* ★

దేవుని మాటల ద్వారా ఆయన మనస్సు సంపూర్ణంగా బైబిల్లో బయల్పరచబడింది. ఆ మాటలయందు నమ్మిక ఉంచి ఆచరించు దేశాలు బహుఘనమైన ఆశీర్వాదాలతో తులతూగు తుందనుటలో సందేహం లేదు! వాక్యానికి వ్యతిరేకమైన ప్రవర్తన గల ప్రజలున్న దేశాలు అన్ని విధాలా అశాంతికి లోనగుట గమనించగలం. అందుకు నిదర్శనమే ఈ లేఖనం..

*యెహోవా దేశమును విసర్జించెననియు ఆయన మమ్మును కానడనియు ననుకొని, దేశమును హత్యతోను పట్టణమును తిరుగుబాటుతోను నింపియున్నారు. కాబట్టి కటాక్షముంచకయు కనికరము చూపకయు నేను వారి ప్రవర్తన ఫలమును వారనుభవింపజేసెదను.* ★

ప్రియమైన దేవుని వారలారా! పై లేఖనం చదివి గ్రహిస్తూంటే ఆశ్చర్యమన్పిస్తుంది కదా! దైవోద్దేశాలన్నియు ఎంతో చక్కగా వ్రాయబడియున్న బైబిలు ప్రాశిస్త్యాన్ని మనలో ఎందరు గుర్తిస్తున్నారు? వాటిని చదివి జ్ఞానవంతులై ఇతరులకు తెలియజేస్తున్నారు. ఎందరు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నారు? ఆలోచించండి!

ఎందరు క్రైస్తవులు తమ పిల్లలకు నేర్పుతున్నారు? ఎవరిమట్టుకువారే విమర్శించుకోవాలి.

భూమి ఎన్నాళ్ళు దు:ఖించవలెను? దేశమంతటిలోని గడ్డి ఎన్నాళ్ళు ఎండిపోవలెను? అతడు మన అఅంతము చూడడని దుష్టులు చెప్పుకొనుచుండగా దేశములో నివసించువారి చెడుతనము వలన జంతువులును పక్షులును సమసిపోవుచున్నవి. దేవుడు దుష్టుల అంతముచూడడని అనుకోవద్దని లేఖనం చెబుతుంది. ఆయన దుష్టుల అంతము తప్పక చూడుము. అంతకుముందే వారు మార్పు చెందాలని.

నాశనమవరాదని కోరుకునే తండ్రియైన దేవుడు ఆయనే సర్వ లోకులకు తండ్రి.

మన ప్రవర్తన పాపాల వల్లే దేశంలో పశువులేమీ పక్షులేమీ నశిస్తున్నాయని మనం ఎంత వేగంగా గురిస్తే అంతమంచిదని గ్రహించు కుందాం.

వారు నా విషయమై విశ్వాస ఘాతకులైన గనుక నేను దేశమును పాడుచేసెదను ఇదే ప్రభువగు యెహోవా వాక్కు.

ఇంతవరకు దేవుడు దేశాన్ని దీవించాలంటే దేశనివాసులు ఎలా జీవించారో తెలుసుకున్నాం. దేవుని ఉగ్రతయు దేశంపైకి ఏకారణంగా వస్తుందో కూడా తెలుసు కునాం్రు. కాబట్టి మనం దేవోక్తులను అనునిత్యం ధ్యానిస్తూ మనతరము వారికి వాటిని తెలియ జేయాల్సిఉంది. అలా తెలియజేయాలని బైబిలు కూడా చెబుతుంది. క్రైస్తవులందరికీ ఈ బాధ్యత ఉందని గుర్తెరిగి దేవుని లేఖనాల యెడల భకభక్తులు కలిగి జీవించాలి. వాటిలోనున్న సత్యాన్ని ప్రకటించాలి. జీవముగల దేవుని మాటలు సర్వోన్నతము లైనవని లోకస్తులకు ప్రేమ పూర్వకంగా తెలియజేయాలి. అలాగున మనం చేస్తే మనగ్రామాల నుండి మహానగరాలవరకున్న వారందరూ దీవించబడుదురు. తద్వారా దేశం సుఖశాంతులతో ఉండుటకు కారణభూతులం దేవుని దృష్టి యందును, మనష్యుల దృష్టి యందును మనమే అవుతాం. దేవుని మాటలు లక్ష్యపెట్టక విభేదించు ఏ దేశమైనా ఏమౌతుందో పైన కొంత వివరించబడినది. మీరు అసాంతం చదివి గ్రహించారనే సమ్మిక.

న్యాయము తీర్చు యెహోవా దాని మధ్యనున్నాడు. ఆయన అక్రమము చేయువాడు కాదు. అనుదినము తప్పకుండా ఆయన న్యాయ విధులను బయలుపరచును, ఆయనకు రహస్య మైనదేదియు లేదు. అయినను నీతి హీనులు సిగ్గెరుగరు. నేను అన్యజనులను పాడగును, ఒకడైన సంచరించ కుండ వారి కోటలను పాడగును, ఒకడైన సంచరించకుండ వారి వీధులను పాడుచేసి యున్నాను. జనము లేకుండను వాటి యందెవరును కాపురముండ కుండను వారి పట్టణములను లయపరచినవాడను నేనే. దాని విషయమై నా నిర్ణయమంతటి చొప్పన మీ నివాస్థలం సర్వనాశనము కాకుండునట్లు నాయందు భయభక్తులు కలిగి శిక్షను లోబడుదురని నేననుకొంటిని గాని వారు దుష్క్రియలు చేయుట యందు అత్యాశగలవారైరి.

దేవోగ్రత వస్తే దేవనివాసులు తాళజాలరు. రాకుండుటకై మనవంతు ప్రయత్నం మనం చేద్దాం. మనం ఆశీర్వదించబడి తద్వారా మరనేక దేశాలు దేవోక్తులెరిగి ఆచరించునట్లు చేయుటలో మనమూ ఉన్నామని ఆనందిస్తూ దైవకృపకు పాత్రులగుటకు ప్రయత్నిద్దాం.

ఉరుముతోను భూకంపంతోను మహాశబ్ధముతోను సుడిగాలి తుఫానులతోను దహించు అగ్ని జాలతోను సైన్యముల కధిపతియగు యెహోవా దాని శిక్షించును


నెరవేరకుండునట్లు మన అనుదిన వాక్యపకనంతోను, బోధల్లోను, ప్రార్ధనలలోను ఉండేట్లు చూసు కుందాం. దేవుని కృప మనదేశంపై కుమ్మరించు లాగున మనం జీవిస్తూ అనేకులకు తెలియజేద్దాం.

దైవకృపకు అందరూ పాత్రులగునట్లు చేయుటకు ప్రయత్నిద్దాం.

యెహోవా దీర్ఘశాంతుడు, మహా బలముగలవాడు, ఆయన దోషులను నిర్ధోషులుగా ఎంచడు : యెహోవా తుఫానులోను సుడిగాలిలోను వచ్చువాడు... ఆయనకు భయపడి పర్వతములు కంపించుచు, కొండలు కరిగిపోవును. ఆయన ఎదుట భూమి కంపించును. లోకము అందలి నివాసులందరును వణుకుదురు. ఆయన ఉగ్రతను సహింప గలవాడెవడూ? ఆయన కోపాగ్ని ఎదుట నిలువ గలవాడెవడు? ఆయన కోపము అగ్నివలే పారును. ఆయన కొండలను కొట్టగా అవి బద్దలగును. యెహోవా ఉత్తముడు, శ్రమ దినమందు ఆయన ఆశ్రయ దుర్గము, తనయందు నమ్మిక యుంచువారిని ఆయన ఎరుగును.

మమ్మును, మా దేశాన్ని తన ఉగ్రతపాలు కాకుండా చూస్తున్న " లయకర్తయైన మా దేవునికి స్తోత్రము"

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# ఏకమై ఉన్నారా?

**లో**కంలోనే కాదు గాని క్రైస్తవుల్లో సహితం ఎందరు తమ భార్యలతో కలిసి తమ సేవ చేస్తున్నారు? లేక వ్యాపార బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు? మరెందరు తాము వెళ్లిన చోట్లకల్లా తమ భార్యలను తీసుకెళ్తున్నారు? తమ భార్యలను తమ సాటి వారికెందరికి పరిచయం చేస్తున్నారు? తమ కుటుంబీకుల్లోనైనా, స్నేహితుల్లోనైనా, లేక క్రైస్తవ సంఘాల్లోనున్న పెద్దలకైనా, విశ్వాసులకైనా ఎందరికి తాము తెలిసినట్లు తమ భార్య తెలుసు? తమ భార్యల ముఖ పరిచయం, సేవా తత్పరత తమకు పరిచయమున్నవారిలో ఎందరికి తెలుసు? మరెందరు ఆమె సేవను గుర్తించబగలుగుతున్నారు? అలా లేనటువంటి వారి జీవితాలు లోకంలో వర్ధిల్లవు అన్న నిజాన్ని గుర్తించమంటున్న పెద్దల మాట నమ్మాలి. అది కేవలం పెద్దలమాటే కాదని గ్రహించాలి. అది సత్యదేవుని నిత్య సంకల్పం. ఆ సంకల్పమే అనాదిగా నెరవేరుతుంది. అందుకు విరుద్ధంగా కొందరు కన్పించినట్లు అనిపిస్తారే గాని వారి అభివృద్ధి నిజంకాదు, ఏదో ఓ రోజున వారు చతికిలపడక తప్పదు. లేదా ఆ లోపునే తమ భార్యల విలువను గుర్తించి లోకానికి పరిచయం చేస్తారు. తద్వారా దేవునికి అనుకూలమైన వారిగా మార్తారు. నేడు లోకంలో ప్రసిద్ధి పొంది ఆశీర్వాదకరంగా కన్పించిన, లేక కన్పిస్తున్న వారిని గురించి ఆలోచించండి. వారందరూ తమ భార్యలను తమతోబాటు లోకానికి పరిచయం చేసుకున్న వారిగానే కన్పడతారు. దేవుడు తొలి భార్యాభర్తలను దీవిస్తూ వారు ఏక శరీరమై ఉందురు అన్నారు. దాన్ని ఆచరణలో పెట్టువారు ఆ మాట చొప్పున దైవాశీర్వాదాన్ని నోచుకొంటారన్నది గుర్తించుట అవశ్యం. 'నరలోకం' ప్రతి పురుషుని విజయం 'వెనుక' స్త్రీ కారణం అంటుంది. 'పరలోకం' పురుషుడు స్త్రీ ఒకే శరీరం అంటుంది. పరలోక జ్ఞానం స్త్రీ వెనుక ఉండదంటూ నీతోనే నీలోనే ఉంటూ ఒకే శరీరంగా లోకానికి కన్పించాలంటుంది. భర్తకు 'సాటియైన' సహాయం భార్య అన్న దేవుని మాటే మనకు శిరోధార్యం. అలా కలసి సేవలు చేస్తున్న వారందరూ నేడు లోకంలో ఘనంగా కన్పడుతున్నారు. కావాలంటే పరిశీలించి చూడండి. భార్య భర్తలు కలసి మెలసి ఐక్యంగా చేస్తున్న ప్రతీ పనీ సఫలమౌతుంది. తద్వారా వారి పిల్లలూ ఆలాగుననే ఫలిస్తారు. ఇది బైబిలు బోధ. అందరూ ఆచరించుట అవశ్యం.

– బ్రదర్ వై.కనకరాజు

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

| CHRISTAVANAADU | Y.DHANA RAJU |
|---|---|
| Andhra Bank | State Bank of India |
| Current A/C : 13 96 111 00 00 00 52 | S/B A/c No.: 34513409917 |
| IFS Code : ANDB0001396 | IFS Code : SBIN0010602 |
| Adarsha Nagar Branch, Visakhapatnam | Vishalakshi Nagar, Visakhapatnam |

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



**ఆ**లోచన మనిషిని నడిపిస్తున్న సాధనం. మనిషి జీవిత కాలంలో ఆలోచనే ముఖ్య భూమిక పోషిస్తుంది. అది మంచిదైనా, చెడ్డదైనా మన జీవితాన్ని అదే నడిపిస్తుంది. కొందరి ఆలోచనలు సమాజానికి కీడు దిశగా ప్రయానిస్తుంటాయి. గాని అవే ఆలోచనలు మేలుకై వినియోగిస్తే ప్రపంచమంతా శాంతివంతమగు తుందనుటలో ఎలాంటి సందేహం లేదు. శాంతి కలగాలంటే కేవలం యేసుక్రీస్తు వలనే అవుతుందని బైబిల్లో లేఖనాలు చెబుతున్నాయి. శాంతి సమాధానాలకు కర్తయైన యేసుక్రీస్తు తన జీవితకాలంలో తన స్వజనుల యెదుట అనేక కార్యాలు, బోధనలు, స్వస్థతలు చేసారు. అయినా సరే ఆయన చేసిన సేవలు ఎంతో మంది గుర్తించకపోగా అనేక విమర్శలు చేసి ఆయనను కించపరిచారు. చివరకు ఆయనను 'శిలువ వేయండి' అన్న నినాదాలు చేసేంతగా అప్పటి తరం వారున్నారని బైబిల్లో చూగడలం. అందుకు అక్షరసాక్ష్యంగా బైబిల్లో **'వారి కేకలే గెలిచెను'** అని వ్రాయబడింది. చూచారా యేసు దేవుని ఆలోచనల చొప్పున నడిచినందుకు లోకులచే వ్యతిరేకించబడ్డారు. శిలువ వేయబడ్డారు. ఆ జనుల యెదుట చేసిన ఆశ్చర్యకార్యాలు, క్రియలు, బోధలు ఎందరు గుర్తించారు? మరెవరు వాటి విషయమై ఆలోచించారు? వారేగాని ఆలోచించగలిగితే నాడు యేసు శిలువ వేయబడేవారే కాదు. తన కుమారున్ని చంపేస్తున్నారని, వారిని అంతం చేయాలని దేవుడు ఆలోచించలేదు. వారి దురాలోచనలో కూడా దేవుడు మనపై ప్రేమతో మన రక్షణకు సంబంధించిన క్రియలనే జరిగించారు. తద్వారా మన నిమిత్తమై రక్షణను ఏర్పాటుచేసారు. చూచారా దేవుని ఆలోచనలు మన జ్ఞానానికి ఎంత అతీతమో. **యేసే గాని శిలువ వేయబడకపోతే మనకు నేడు రక్షణ అనేది ఉండేదే కాదు. యేసు 'క్రీస్తు'గా పిలువబడేవారే కాదు. లోకానికి శకపురుషుడు అయ్యివుండే వారే కాదు.** యేసుక్రీస్తు తదనంతరం ఆయన శిష్యులు బోధించేటప్పుడు....

**మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు 'ప్రభువు' గాను 'క్రీస్తు'గాను నియమించెను.** ★

నాడు జనసమూహాలకు శిష్యులు హెచ్చరిస్తూ బోధిస్తున్న సందర్భంలో పై మాటను వారికి చెప్పారు.

**వారు ఈ మాటలు విని హృదయములో నొచ్చుకొని...** ★

ఈ మాటలను విన్న వారు ఆలోచించుట మొదలు పెట్టడం ప్రారంభించారు. తమ హృదయంలో నొచ్చుకున్నారని వ్రాయబడింది. నొచ్చుకొనుటను మూల బాషలో 'పొడువబడి' అని చెప్పబడింది. యేసుక్రీస్తు బ్రతికున్నప్పుడు ఆయనను శిలువ వేయండి అని కేకలు వేసిన జనసమూహాల్లో అనేకులు తర్వాతి దినాల్లో మార్పు చెందినట్లు బైబిల్లో చదివి గ్రహించగలం. అలా నాడు వారి హృదయాల్లో గల మలినాలను యేసు రక్తంలో కడుగుకొనుటకు సిద్ధపడ్డారు. అందుక్కారణం వారిలో కలిగిన దైవాలోచనలే. వారు ఆలోచించడం ఎప్పుడైతే మొదలుపెట్టారో వెంటనే వారు బాప్తిస్మం పొందారు. మారుమనస్సు పొందుటకు అంగీకరించారు. దీనిబట్టి మార్పుకు పునాది ఆలోచనేననుట నిర్వివాదాంశం. నేడు క్రైస్తవులైతే వారి ఆలోచనలు వారికోసమే గాని దేవుని కోసం ఏమాత్రం ఆలోచించుట లేదనుట కొంత బాధకరమే. ఎందుకంటే క్రైస్తవులందరూ దేవుని ఆలోచనల నిమిత్తం బ్రతికితే ఇప్పటికే ప్రపంచమంతా దేవున్ని అంగీకరించి యుండేది.. అందరూ క్రైస్తవులుగానే పిలువబడేవారు. ఎవరు చేయవలసిన పని వారు ఆలోచించి చేయకపోవుట వలనే ఈ దుస్థితి. ఎవరి కుటుంబం పట్ల వారు ఆలోచించే దాంట్లో కొంతైనా దేవునికోసం ఆలోచిస్తే వారి జీవితాలకు మంచిదని మరోసారి విన్నవించుకుంటున్నా. మీరు దేవునికై ఆలోచించండి. దేవుడు మీకోసమే కాదు గాని మీ వారందరికోసం ఎంతో ఉన్నతంగా ఆలోచిస్తారు. ఎందుకంటే మనం మన వారి కోసం ఆలోచించేది వారు మన కళ్లముందు ఉన్నంతవరకే గాని, దేవుడు వారు ఎక్కడ ఉన్న వారికి కాపుదలను ఇస్తారు. మనలో అనేకులు వేరే మతాలలో నుండి దేవుని మార్గంలోకి వచ్చినవారమే. అలా రావటానికి కారణం ఏంటని ఎప్పుడైన ఆలోచించారా? అసలు ఎందుకు వచ్చాం? అని ఇప్పుడైన ఒకసారి ఆలోచించరా? ఆలోచిస్తే మీకే అర్థమైపోతుంది దేవుని ఏర్పాటు ఏంటో! ఏ మనిషినైనా మనకు అవసరమైతేనే ఉద్యోగాల్లో నియమించుతాం. మనకు అనవసరంగా ఏ ఉద్యోగిని నియమించముగదా! మరి దేవుడు కూడా మనతో పని ఉందనే పిలిచుంటారని గ్రహించాలి. ఆ పని ఏంటో మనం గుర్తించగలిగి ముందుకు సాగాలి. మున్ముందుకు సాగేట్లు దేవుడే సహకరిస్తారన్నది మా భరోసా. అంతేగాని దేవుని చేతిలో పనికిరాని సాధనంగా మారుట ఎంతవరకు న్యాయం? ఆలోచించాలి. మనం ఆయన చేతిలో బాణాలమే గాని పనికిరాని సాధానాలం కామని గుర్తించండి. పనికిరాని వాటిని ఏమంటారో తెలుసుకదా! వ్యర్థమైనవంటారు.అంటే ఎందుకు పనికిరానివని. అదే ఇంగ్లీషులోనైతే 'స్క్రాప్ మెటీరియల్' అంటారు. ఇంగ్లీషులో ఎందుకు చెప్పానంటే కొందరు తెలుగు స్పష్టంగా మాట్లాడగలిగి కూడా ఇంగ్లీషులో పండితులుగా కన్పర్చుకోవాలని ప్రయత్నిస్తుంటారు. అందుకే ఇంగ్లీషులో చెప్పాను. ఇప్పటికే మీలో ఎవరైనా దేవుని చేతిలో అలాంటి పనికిరాని సాధానాలుగా ఉంటే మారండి! అట్టివారిని దేవుడు వాడుకోరు. పారవేస్తారన్నది గుర్తించండి. దేవుని చిత్తం తెలుసుకొని పనికొచ్చే సాధనంగా తయారవ్వండి. తన బిడ్డలందరిని ఉన్నత స్థితికి చేర్చాలన్నదే దేవుని కోరిక.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.


**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

# ఏది మన దేశానికిప్పుడు అవసరం?
# నాగరికతా? సౌవార్తీకరణా?

అత్యంత అద్భుతమైన నామమైన నా ప్రభువైన యేసుక్రీస్తు నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాను.

అమితంగా పెరిగిపోవుచున్న జనాభాకు తగినట్లుగా సౌవార్తీకరణ చేయుటలో సంఘము వైఫల్యత చెందింది.


బిషప్.ఎం.ఎ.పాల్

అధిక జనాభా కలిగిన దేశాలలో మన దేశం ఒకటి. మన దేశ ప్రజల అవసరతలను తీర్చుట అనేటటువంటి ఒక గొప్ప సవాలు మనముందున్నది. సాంకేతిక పరిజ్ఞానములోను, విద్యారంగములోను, వైద్యపరం గాను కూడా మన దేశం ఉన్నత శిఖరాలను చేరుకుంది. ఇతర దేశాల వారు కూడా మన దేశ ప్రజలను వారి దేశ అవసరతలకోసం ఆయా రంగాలలో ఉన్నవారిని వాడుకుంటున్నారు. అయితే ఆత్మీయ ఎదుగుదలలో చూస్తే ఇటువంటి ఉన్నతమైన స్థానాలలోనికి వెళ్ళలేకపోతున్నారు. ఇటువంటి ఉన్నత స్థానాలలో ఉండవలసిన వారు చాలా మంది నైతిక విలువలే లేని భయంకరమైన సమాజంలో దిగజారిపోయిన స్థితిలోనున్నారు. మానవుడు శారీరకంగా, సమాజపరంగా, మానసికంగా, ఆత్మీయంగా పతనమవడానికి లేదా దిగజారిపోవడానికి గల కారణం నైతిక విలువలను మరచి అన్యాయము నాశ్రయించి జీవించడమే. ఎక్కడ చూసిన పాపము ప్రతిచోట ఉనికిని కలిగియున్నది. పాపము మానవత్వంపైన ప్రభుత్వం చేస్తుంది. మనుష్యులు అనేక రంగాలలో అన్యాయస్తులు గాను, అక్రమము చేయువారిగాను మారిపోతున్నారు. మతముగాని, విద్యగాని భూమి మీద నివసిస్తున్న ఏ ఒక్క మనుష్యుని జీవితంపై మార్పు తెచ్చే విషయంలో ఎటువంటి ప్రభావాన్ని చూపడంలో విఫలమైపోయాయి. వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సమాజపరంగా, ఆత్మీయ జీవితంలో మనముండవలసిన స్థితిలో లేమని ప్రప్రథమంగా మనము గుర్తించ బద్ధులమైయున్నాము. మనుష్యులలో అనేకమంది వారి జీవితాలలో ప్రాముఖ్యతను దేనికివ్వాలో గుర్తించలేక అలక్ష్యం చేస్తున్నారు. ఈ కారణంగా సమాజంలోనే కాదు సంఘములో సహితం నిరాశ చెందిన వారు, ఓడిపోయినవారు, కృంగిపోయిన వారుగా ఉన్నారు.

విద్య మరియు మత సంబంధిత సంస్థలలో కూడా ప్రయోజనం లేని నాయకత్వము కారణంగా ఈనాడు మనదేశం అనేకమైన సమస్యలకు నిలయంగా మారింది. అనేక సమస్యలనెదుర్కొంటుంది. ఉన్నతమైన స్థానాలలో అనర్హమైన వ్యక్తులు ఉండటాన్ని గుర్తించిన యువతరం ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. నైతికవిలువలనేవి పూర్తిగా దిగజారిపోయినట్లే. ప్రస్తుత దినాలలో వైఫల్యాలన్నిటికీ మించిన వైఫల్యత ఏమంటే దేవుని సంఘము మతాచారాలకు, మానవ ఆజ్ఞలకు ప్రాధాన్యత నివ్వడం.

'ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుచురుగాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు' (మత్తయి 15:9)

నిష్ణాతులు, గొప్ప తలాంతులు గలవారు, విద్యావంతులు ఉన్నారు గాని, అందరూ దేవుని చేత అభిషేకించిన వారు కారు.

ఇటువంటి సంకట స్థితిలో నున్న దేశాన్ని దృష్టిలో నుంచుకొని నానాటికీ పెరిగిపోతున్న జనాభా యొక్క అవసరతలను తీర్చవలసిన బాధ్యత సంఘము మీదనే ఉన్నదను విషయాన్ని గుర్తించాలి. విసిగి వేసారి, అలసి సొలసి యున్న మనుష్యుడు తిరిగి ప్రశాంత జీవన విధానంలోనికి నడిపించబడుట అనే గొప్ప ఉజ్జీవం సంఘములో రావాలి. క్రైస్తవులు ఇటువంటి అనుభవం లోనికి రావడం ఒక నూతన జీవిత విధానాన్ని సంతరించుకోవడం. ఈ సమృద్ధి యేసుక్రీస్తు నందు వాగ్దానము చేయబడినది. ఇలాంటి ఉజ్జీవము ఒక్క నూతన పరచబడటమేకాదు గాని పెరిగిపోతున్న భయంకరమైన పాపమును గూర్చి ఒప్పింపజేస్తుంది. పాప ప్రక్షాళన చేసి నూతన జీవితాన్ని యిస్తుంది. అంతేకాక ఆరోపించుటకు అవకాశములేని మరియు అత్యంత అవశ్యమైన దేవుని వాక్యమునకు స్పందించేలా చేస్తుంది.

'ప్రత్యక్షత' అనేది దేవునితో గల సన్నిహిత సంబంధ బాంధవ్యాలు కలిగియుండుట ద్వారా కలుగుతుంది. మానవ పద్ధతులకు, మానవ సలహాలకు అతీతమైనది దేవుని సంఘమునకిచ్చిన ప్రత్యక్షత. ఆ దర్శనమును సంఘము కోల్పోయినదనునది మనందరికీ తెలిసినదే. ప్రత్యక్షత లేనిచో ప్రజలు నశిస్తారు. కాబట్టి 'నశించిపోవుచున్న కోట్లాదిమంది ప్రజలను రక్షణలోనికి నడిపించాలి' అనేటటువంటి ఆది సంఘపు దర్శనమును ఈనాటి సంఘము తిరిగి పొందాలి. కనుక మన దేశము యొక్క తప్పనిసరి అవసరత నాగరికత కాదు, సౌవార్తీకరణ. సౌవార్తీకరణ సంఘము యొక్క ఊపిరి. ఇది యేసుక్రీస్తు జనన, మరణ, పునరుత్థానముల వలన సంఘమునకు ఇవ్వబడింది. ప్రపంచ శాంతి, సంతోష, సమాధానాలు యేసుక్రీస్తు ద్వారానే తప్ప మరెవరి ద్వారా రానేరావు. ఈ శుభవార్త వలననే మానవులు పాపము, రోగము, దుష్టశక్తుల ప్రభావం నుండి విముక్తులవుతారు. కులము, జాతి, తెగ, మతము మరియు సంస్కృతి అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరిని ప్రభావితం చేయగలిగే శక్తి ఈ శుభవార్తకు ఉన్నది. సంఘములో ఉన్న జనులను దూసుకొని పోయే అనుభవములోనికి ఉజ్జీవమే తీసుకెళుతుంది.

సౌవార్తీకరణ ద్వారా మన తరములోనే ఒక గొప్ప మార్పును చూడగలం. 'సౌవార్తీకరణ' అనేది ఒక కార్యక్రమం కాదు. ఇది పరిశుద్ధాత్ముని కార్యము. ఇది మహిమా యుక్తమైన అద్భుతమైనటువంటి పరిశుద్ధాత్ముని యొక్క పరిచర్య.

నశించిపోవుచున్న ఈ కోట్లాది మంది ప్రజలను సువార్త ద్వారా స్పందింపచేయుటకు ఇప్పుడున్న టువంటి ఏ మానవ పద్ధతిని గాని, నీవు కాక వేరొక మంచి పురుషుని కొరకు గాని లేక స్త్రీ కొరకు గాని ఎదురు చూచుటలేదెందుకనగా ఆ దేవుడు మానవ పద్ధతులను, మంచి వారని పిలువబడే వ్యక్తులను కాదు అభిషేకించేది. అసంపూర్తిగా ఉండిపోయిన ఈ పనిని దేవుని కొరకు సమర్పించుకొని, దేవునికి లోబడి, ఆయన పై ఆధారపడి, నమ్మకంగా పనిచేసే వారి కొరకు ఎదురు చూస్తున్నాడు.

మహిమాయుక్తమైన ఈ పరిచర్యలో నీవెంతవరకూ పాలుపంపులు పొందుతున్నావు? ఈ సత్యవాక్యము నందు వేరుపారి స్థిరపరచబడవలెనని నా ఆశ మరియు ప్రార్థనయైయున్నది. దేవుడు నిన్ను దీవించును గాక!



# ప్రజా సేవలో... రావెలకు విరామం!
# ప్రభు సేవలో... ముందుకెళ్ళేందుకో అవకాశం!!

ప్రభుసేవే.. ప్రజా సేవకు ద్వారం తెరుస్తుందన్నది పరిశుద్ధగ్రంథమిచ్చే సాక్ష్యం. అది రావెలకిషోర్ బాబు జీవితంలో నెరవేరిందని క్రైస్తవులు సంతోషించారు. నాకు తెలిసి ఆయన ప్రసంగీకులు. యేసుని గురించిన బోధలెన్నో అప్పట్లోనే (క్రీ.శ.2011 అనుకుంటా) యూట్యూబ్‌లో ఉన్నాయని ఆయన నాకు చూపించారు. అప్పుడు వారి ఆఫీసు హైద్రాబాద్ మెట్టుగూడ ప్రాంతంలో కాన్సీరాం ఫౌండేషన్ పేరుతో ఉండేది. ఆనాడు వారు నన్నెంతో ప్రేమతో పలుకరించారు.. 'క్రైస్తవనాడు' ప్రారంభానికి కారణమేంటి? ఏం సాధించాలనుకొంటున్నావు అని అడిగి తెలుసుకున్నారు. అలాగే యూట్యూబ్‌లో వారు పెట్టిన ప్రసంగాల్లో లోటుపాట్లుంటే తనకే నేరుగా తెలిపితే సరిచేసుకుంటానన్న వినయాన్ని ఆయన దేవుని వాక్యం యెడల కనబర్చారు. ఈ విషయాలన్నీ ఇన్నాళ్ళు చెప్పక ఇప్పుడే ఎందుకు చెప్పాల్సి వచ్చిందన్నది మీ ఆలోచనైతే.. అప్పుడు చెబితే – ఆయన మినిస్టర్ అయ్యారు అందుకే స్వలాభం కోసం మేము చెబుతున్నామని భావించే అవకాశం అనేకులకుంటుంది. అందుకే నాడు 'క్రైస్తవనాడు' చెప్పుకోలేదు. నేను వారిని కలిసింది ఒకేసారి. ఆ తర్వాత ఆయన తెలుగుదేశం తరపున గెలవడం, మినిస్టర్ అవడం జరిగిన తర్వాతే ఆయన గురించి మాకు తెలిసింది. అందుక్కారణం పెద్దలెవరైనా పరిచయమైతే పదేపదే వారి దగ్గరకు వెళ్లే అలవాటు వారియొద్దనుంచి ఏదైనా పొందొచ్చు అన్న ఆలోచనా 'క్రైస్తవనాడు'కు లేదు. ఆ సంగతి మమ్మెరిగిన వారికి తెలిసిందే! దేవునికే ప్రథమస్థానం.. ఆ తర్వాతే ఆయన మాకు పరిచయం చేసిన, చేస్తున్న వారి స్థానం. అలాంటి వారిని గురించి ప్రార్థించే, వారు చేసే సేవలను గురించి రాసే భాగ్యాన్నిస్తున్న దేవునికి స్తోత్రము తెలుపుతామంతే! రాబోవు రోజుల్లో 'రావెల' మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్న అనేకుల కోరిక నిజమయ్యేట్లు.. తద్వారా సమాజానికి మరింత మేలు కలిగేట్లు ఓసారైనా అందరూ ప్రార్థించాలని ఆశిస్తున్న వారి ఆశ తీర్చే దేవున్నే మనం కలిగున్నాం.. అందుకు దేవునికి స్తోత్రము. వారికోసం.. మరలా వారు చేసే వాక్య పరిచర్య, సేవల కోసం ప్రార్థించాల్సిన అవసరం మనకుందన్నది అనేకమంది క్రైస్తవనాయకుల, విశ్వాసుల కోరిక! – బ్రదర్ వైకెయార్.

## నా శ్రేష్ఠపట్టణము – దేవుని సియోను పురము


శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

పరమందు పసిడి సౌధాలకాంతులు – ధగధగద్దాయ మౌనంగా
తళుకులీనుచూ – విరాజిల్లెడి – ప్రకాశిత పరమ యెరుషలేంపురి – నా శ్రేష్ఠపట్టణం
దివిన్ రాజవీధుల వెల్లువై – జీవనదీ తీరాలకిరువైపున
శ్రేష్ఠఫలం భరితమ్ములై – నిత్యజీవ వృక్షములతో – అలరాలెడి
శోభిత సుందర నందన ప్రదేశం – నా శ్రేష్ఠపట్టణం
శుద్ధ సువర్ణ శునీయముల గోమేధిక పద్మరాగ – ఇత్యాది పన్నెడు
రత్నాలంకార ప్రాకార పునాదులున్న – సుసంపన్న – సంపదలున్న పట్టణం – నా శ్రేష్ఠపట్టణం
పరిశుద్ధుల నివాసిత – పవిత్ర నిత్య నిలయం – దావీదు వేరుచిగురు
యేసునొద్దకు – భూరాజులు తమ మహిమ దెచ్చి – ఆతని ముఖ దర్శనము చేయుదురు
అదే నా శ్రేష్ఠపట్టణం
వినీలాకాశపు రవికాంతులక్కలేని – వెలుగు జిలుగులగొరియ పిల్ల క్రీస్తేసుని
దీపకాంతులతో దేదీప్యమానంగా అలరారుచు – యుగయుగములు రాజ్యమేలు నీతి రాజ్యమే నా శ్రేష్ఠపట్టణము.

## తెలుసుకుందాం!

✶ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

### సైన్స్

| | |
|---|---|
| ❖ మెర్క్యురీ (బుధ గ్రహం) వ్యాసం | 3,100 మై॥ |
| ❖ వీనస్ (శుక్ర గ్రహం) వ్యాసం | 7,519 మై॥ |
| ❖ మార్స్ (అంగారక గ్రహం) వ్యాసం | 4,218 మై॥ |
| ❖ జూపిటర్ (గురు గ్రహం) వ్యాసం (భూమికన్నా 11 రెట్లు పెద్దది) | 88,732 మై॥ |
| ❖ సాటర్న్ (శని గ్రహం) | 74,316 మై॥ |
| ❖ యురేనస్ (యమ గ్రహం) | 32,200 మై॥ |
| ❖ నెప్ట్యూన్ (వరుణ గ్రహం ) | 27,700 మై॥ |
| ❖ ప్ల్యూటో (ఇంద్ర గ్రహం ) | 1,452 మై॥ |

(2006 ఆగష్టు 24 నుండి ప్లూటోకు గ్రహహోదా నిరాకరించారు)

### ప్రపంచం

- ❖ పసిఫిక్ మహాసముద్రము 1,81,300,000 చ.కి.మీ. వైశాల్యం 4,282 మీ. సరాసరి లోతు కలిగి ఉంటుంది.
- ❖ అట్లాంటిక్ మహాసముద్రము 81,663,000 చ.కి.మీ. వైశాల్యం 3,926 మీ. సరాసరి లోతు కలిగి ఉంటుంది.
- ❖ హిందూ మహాసముద్రము 73,444,000 చ.కి.మీ. వైశాల్యం 3,963 మీ. సరాసరి లోతు కలిగి ఉంటుంది.
- ❖ ఆర్కిటిక్ మహాసముద్రము 14,350,000 చ.కి.మీ. వైశాల్యం 1,206 మీ. సరాసరి లోతు కలిగి ఉంటుంది.
- ❖ ప్రపంచంలో అతి పెద్ద ఎడారి "సహారా ఎడారి"
- ❖ ప్రపంచంలో అతి పొడవైన నది "నైలునది"

### చరిత్ర

- ❖ క్రీస్తు పూర్వం 325 : గోరఖ్‌పూర్‌లో మొదటి సోరా రాతి శాసనం లభ్యం అయింది. మరియు భారత్ నుండి అలెగ్జాండర్ నిష్క్రమణం చేసాడు.
- ❖ క్రీస్తుపూర్వం 325–184 : మౌర్యుల పాలన, కౌటిల్యునిచే అర్థశాస్త్ర రచన.
- ❖ క్రీస్తుపూర్వం 323 : మెగస్తనీస్ రాక.
- ❖ క్రీస్తుపూర్వం 313 : చంద్రగుప్త మౌర్యుని పట్టాభిషేకం.
- ❖ క్రీస్తుపూర్వం 305 : చంద్రగుప్త మౌర్యుని చేతిలో సెల్యూకస్ ఓటమి.

### జి.కె.

- ❖ అత్యంత ఎత్తైన టి.వి.టవర్ రాజస్థాన్‌లోని జైసల్మీర్ జిల్లాలోని రామ్‌ఘర్ గ్రామంలో ఉంది. దాని ఎత్తు 300 మీటర్లు.
- ❖ అత్యంత పొడవయిన నది గంగానది – 2640 కి.మీ.
- ❖ ఎత్తయిన శిఖరం కాంచనగంగ. దీని ఎత్తు 8597 మీటర్లు.
- ❖ ఎత్తయిన జలపాతం – కర్ణాటక రాష్ట్రంలోని గెర్సొప్పా జలపాతం. దీని ఎత్తు 960 అడుగులు.
- ❖ అత్యంత పొడవయిన కాంటిలివర్ స్పాన్ బ్రిడ్జి – కలకత్తాలోని హౌరా బ్రిడ్జి (రవీంద్రసేతు).
- ❖ అత్యంత విశాలమయిన డెల్టా – పశ్చిమ బెంగాల్‌లో సుందర వనముల డెల్టా (75,000 చ.కి.మీ.).




# సుఖదు:ఖాల నిలయమే జీవితం



బ్రదర్ పి.ఇమ్మానుయేలు
రిటైర్డ్ ఎస్‌బిఐ మేనేజర్
విశాఖపట్నం

మానవ జీవితం సుఖదు:ఖాల సమ్మేళనం. అనేక బాధలు, కష్టాల్లో చిక్కుకొన్న మనిషికి సహజంగానే పలురకాల ఆలోచనలు కలుగుతాయి. వాటిలో ఎక్కువగా ప్రతి కూలధోరణులే ఉంటాయి. ఆ ప్రభావం వల్ల అతడి మనస్సు కీడు శంకిస్తుంది. దానికి తోడు నిరాశ క్రుంగదీస్తుంటుంది. అలాంటి పరిస్థితుల్లో మనిషి ఏమిచేయాలి.

ప్రతి వ్యక్తికి వివేకం అవసరం. ఏంత ప్రతికూల స్థితుల్లోనైనా, ఆశక్తిని కోల్పోకూడదు - సానుకూల వైఖరితో వ్యవహరించడమే అతడి లక్షణం కావాలి. ఒక లక్ష్యం కోసం పనిచేస్తూన్నప్పుడు, అది వెంటనే సిద్ధించకపోవచ్చు. మధ్యలో ఎన్నో ఆటంకాలు ఎదురు కావచ్చు. అంత మాత్రానికే నిరాశ పడితే ఎలా? తన లక్ష్యాన్ని తప్పక సాధించగలనన్న నమ్మకంతో అతడు ముందుకు సాగాలి. అందుకు సానుకూల ఆలోచన ఎంతగానో ఉపకరిస్తుంది. స్థిర చిత్తం, దృడసంకల్పం ఉండాలే కాని అతడికి ఏదైనా సాధ్యమే.

విద్యార్థులు పరీక్షల్లో ఎంతో కష్టపడి చదువుతారు. కొందరికి తమపై తమకు నమ్మకం లేకపోవడంతో ప్రతికూల ఆలోచనలు చుట్టుముడతాయయి. దాని కారణంగా తమకు తెలిసిన అంశాల్ని పరీక్షల్లో పరిపూర్ణంగా రాయలేరు. సరైన ఫలితాలు సాధించలేరు. అందువల్ల వారు మానసిక అశాంతికి గురవుతారు. అది శారీరక అనారోగ్యానికి హేతువుగా మారుతుంది. యువతరంలోనూ తగినంత నైపుణ్యం కొరవవడానికి కారణం వారిలోని ప్రతికూల ఆలోచనా ధోరణులే.

జీవితంలో ప్రతి క్షణము విలువైనదే. దాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మానవుడు తనలక్ష్యాన్ని చేరుకోవాలి. ఆ క్రమంలో ఏదైనా సమస్య ఎదురైనా, కష్టం వచ్చిపడినా భయపడకూడదు - విలువైన సమయాన్ని వృధా చేసుకోవడం ఎంత మాత్రం తగదు. గడిచిన కాలం తిరిగి రాదు అని అతడు గ్రహించాలి. అవరోధాలన్నిటినీ అధిగమించాలి. ఆ సందర్భంలో బైబిల్లో వ్రాయబడిన మహాత్ములు, త్యాగమూర్తుల జీవిత చరిత్రల పఠనం మనిషికి ఉపయోగపడుతుంది. అతడి మనసుకు అది స్వాంతన ప్రసాదిస్తుంది. మెరుగ్గా రాణించాలన్న ప్రేరణనిస్తుంది. ఎవరి జీవితమూ వడ్డించిన విస్తరి కాదు. పూలపాన్పు అసలే కాదు. దారిలో రాళ్లూ ఉంటాయి, ఎన్నో అడ్డంకులూ ఉంటాయి. వాటినన్నింటినీ తొలగించుకొంటూ ముందుకు సాగకతప్పదు. ఆ ప్రయత్నంలో మనిషికి ఇనుమడించిన ఉత్సాహం కావాలి. అప్పుడు మాత్రమే జీవితానికి సార్థకత లభిస్తుంది. మానవ జన్మ అత్యంత ఉత్కృష్టమైనది. జీవితం మన సృష్టికర్తయైన భగవంతుడిచ్చిన వరం. ఎప్పుడైనా మనస్సు కలత చెందితే కొందరు దేవుని ఉనికినే శంకిస్తారు. అది సరైన ఆలోచన కాదు. మనసు అశాంతికి లోనైనప్పుడు దైవచింతన, మోకాళ్ళ ప్రార్థనే మనకు మానసిక శక్తినిస్తుంది.

**బైబిల్ కాలేజీలు.. చిత్రవిచిత్రాలు!**

- **బైబిలు కాలేజీల్లో ఇస్తున్న డిగ్రీలు, డాక్టరేట్లు ఎంతవరకు ఉపయోగం?!**
- **తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖులుగా గుర్తింపబడుతున్న ఎందరికో ఓ కాలేజీవారు డాక్టరేట్లు ఇచ్చారా?**
- **అసలు బైబిల్ కాలేజీలు ఇస్తున్న డిగ్రీలకు విలువుంటుందా? ఉంటే అవి ఎలాంటి కాలేజీలై ఉండాలి?**

**బౌన్సర్ల** (బాడీగార్డుల) **మధ్య బోధకులు!**

**తదితర విషయాలపై సంచలనాత్మక వివరణలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో.**

# యేసును చూడగోరెను గాని..!



బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల
చర్చ్ ఆఫ్ క్రైస్ట్
చీపురుపల్లి, విజయనగరం.

**ఒ**కానొక దినమున యెరికో పట్టణములో సుంకపు గుత్తదారుడు **(Chief Tax Collector)**, ధనవంతుడును, అచటి జనులందరి దృష్టిలో పాపియైన మనుష్యుడగు జక్కయ్య అనునతడు సదరు నగర సంచారమున గల యేసును ఎవరోయని చూడగోరెను. ఆయన రాకతో చుట్టూ జనులు చేరి గుంపులుగా గుమికూడి యున్నందున భౌతికముగ పొట్టివాడైన జక్కయ్య యేసుని చూడగోరి ఆసక్తితో పరుగులు తీసి చెంతనున్న మేడి చెట్టెక్కెను.

యేసు ఆశ్చర్యకరుడని, ఆలోచన కర్తయని, సమాధానాధిపతియనియు ప్రవక్తయైన యెషయా (9:6) ముందుగా వ్రాసిన వివరణ జక్కయ్యకు తెలిసియున్నదా? ఆయనే రక్షకుడని (మత్తయి 1:21, లూకా 2:11), తన పాపములనుండి రక్షించునని తెలియునా? 'దేవుడు మనకు తోడు' అను అర్థమిచ్చు ఇమ్మానుయేలను (మత్తయి 1:23) పేరుగలవాడు, అభిషక్తుడను క్రీస్తు (2:11) లేదా రాబోవు మెస్సీయ (యోహాను 4:25,26) ఆయనేయని గుర్తించినాడా? పెండ్లి కుమారుడు (మత్తయి 9:15), మనుష్యకుమారుడు (8:20) అని యేసుకు మారు పేర్లుగలవని వినియుండెనా? లేక జీవాహారము (యోహాను 6:51), వెలుగు (8:12), పరలోక మార్గము, సత్యము, జీవము (14:6) ఆయనేయని ఆయన తెలుపుట గమనించినాడా? దేవుని గొర్రెపిల్ల (1:29) అని కూడా పిలువబడినట్లు గ్రహించినాడా? యేసే ప్రభువని (అపో.కా. 8:16 & ఎఫెసీ 5:20), కడపటి ఆదామని (1 కొరింథీ 15:45), సర్వాధిపతి (పాలించే రాజు) (1తిమోతి 6:15)యని, రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువని (6:15), శ్రీమంతుడని (6:15) మరియు దేవునికి నరులకును మధ్యవర్తి (2:5)అని వినియున్నాడా? బహుశ ఆయన దావీదు సంతానమని (2తిమోతి 2:8) ఎరిగి యుండవచ్చును. ఆయన ప్రధాన యాజకుడయినా (హెబ్రీ 6:20), సజీవమైన రాయిగా చెప్పబడినా (1పేతురు 2:4), ప్రధాన కాపరియైనా (5:4) లేదా అమూల్యమైన మూలరాయిగా పేర్కొనబడినా (2:6,7) ఆ విషయం జక్కయ్యకు తెలియక పోవచ్చును. యేసు దేవుని కుమారునిగా (1యోహాను 5:13) అంగీకరించబడినట్లు (మత్తయి 16:16) లేక యూదా గోత్రపు సింహమని (ప్రకటన 5:5) తెలియబడకపోవచ్చును. దేవుని వాక్యమే యేసు నామమని (19:13) నేటికీ కొందరికి తెలియకున్నట్లు నాడు జక్కయ్యకు కూడ తెలియబడకపోవచ్చును.

యేసు ఆ చోటికి వచ్చినప్పుడు మేడిచెట్టెక్కిన జక్కయ్యను కనుగొని అతన్ని చెట్టుదించి, యింట సంతోషముతో చేర్చు కొనబడి వానితో బసచేసెను. ఫలితముగా జక్కయ్య తన ఆస్తిలో సగము పేదలకును, ఆన్యాయమున సంపాదించిన దాని లో ఒకటికి నాలు గంతలు చొప్పున తిరిగి ఎవనిది వానికి చెల్లించుటకు నిర్ణయించెను. అతనిలో వచ్చిన మార్పుకు ప్రతిగా యేసు జక్కయ్య యింటికి రక్షణననుగ్రహించి, అతనిని కూడ అబ్రహాము కుమారునిగా ప్రకటించుటయేగాక, తాను పరము నుండి ఇలకు దిగివచ్చిన కారణమును 'నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని' అతనికి వ్యక్తపరచెను (లూకా 19:10)

Raj 'n' Raj's Charitable Trust

Regd. No. : 297/2016



# రాజ్ 'ఎన్' రాజ్స్

రి.నెం.: 297/2016 **ఛారిటబుల్ ట్రస్ట్**

**మా**కున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్థిల్లుతూనే ఉంది. అలా వర్థిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. **యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..**

**మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే...**

**- బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ,** తెలుగు రాష్ట్రాలు.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

16-31 మే 2017

# డా.నిరీక్షణ కె.కంచర్ల "సమాలోచన" అంశాలు.. ఇప్పటి క్రైస్తవంలో కనబడే నిజాలు!

**ఈమధ్యే డా.నిరీక్షణ కె.కంచర్ల (డైరెక్టర్ : మరనాత థియోలాజికల్ సెమినరి, హైద్రాబాద్) గారి రచన "సమాలోచన" చదవడం తటస్థించింది. అందున్న అంశాలు యేసు శిష్యులు నాడు చేసిన సేవలతో ఇప్పటి క్రైస్తవంలో కనబడే పోకడలను ఎత్తి చూపాయి. మీరూ చదవండి.. మీ అభిప్రాయాలు చెప్పవచ్చు.**



**Dr. Nireekshana K. Kancharla**
MA., MBA., M.A., M.Div., M.Th., D.Min., (Ph.D. In Phil. AU. AP)
Director : **Maranatha Theological Seminary**
Hyderabad

## ఆధ్యాత్మిక దారిద్ర్యం!

క్రీస్తు ప్రభుని బోధలు సర్వకాల సర్వజనీనాలు! దేశ, కాల, వయో, వర్గ, బేధాలు లేకుండ ప్రపంచమంతా, ఆచరించి, ఆరాధించి, విమోచన పొందవలసిన మానవీయ మూల్యాలు, పరలోకరాజ్య ప్రవేశద్వారాలు! మరి ఇంతకాలంగా బోధకులు, సువార్తికులు, విశ్వాసులు ప్రభుని బోధనలను ప్రచురపరుస్తూవున్నా, ప్రపంచ ప్రజలు ఎందుకు పెడచెవిని పెడుతున్నారు? విశ్వవ్యాప్తమైన క్రైస్తవసంఘం, క్రొత్తవారిని ప్రభువు సన్నిధికి, నడిపించవలసినంతగా, ఎందుకు నడిపించలేకపోతున్నది? ఇది బోధకుల లోపమా? శ్రోతల నిర్లక్ష్యమా? లేక చుట్టూ ఉన్న పరిసరాల ప్రభావమా? ఈ విషయాలను సమాలోచింపవలసిన కర్తవ్యం ప్రతి క్రైస్తవుని మీద ఉన్నదని వేరుగా చెప్పనవసరం లేదు!

అయితే మేధావుల అభిప్రాయాల ప్రకారం, బోధకులలో కొందరు సమర్థులు కాక పోవటంచేత, బాధ్యత వహించ వలసిన సంఘాధికారులలో కొందరు తమ బాధ్యతలను విస్మరించి, లేఖనాలను సరిగా వివరించలేక పోవటం చేత ప్రజలు సారాంశాన్ని గ్రహించలేకపోతున్నారు. అందుచేత సమర్థులైనవారి బోధలు సత్ఫలితాలనియ్యలేక పోతున్నాయి. ఇవి 'ఆధ్యాత్మిక దారిద్ర్యానికి' కారణాలని భావించవచ్చు!

# పనికిమాలిన 'డాక్టరేట్లు', 'డిగ్రీలు' తదితర 'బిరుదు'లతో లోకాతిశయం వెలగబెడుతున్న వారికోవిన్నపం!

**డా.నిరీక్షణ కె.కంచర్ల** గారు బైబిలు కాలేజీలకు సంబంధించి రాసిన "క్రైస్తవ వేదవిద్యా సంస్థలు – గుర్తింపు ఆవస్యకత" అయితే తెలుగు రాష్ట్రాల్లో సంచలనాలను రేపుతూనే ఉందని వింటున్నాం. అవును, డాక్టరేట్లు, డిగ్రీలు తదితర బిరుదులనిచ్చే కళాశాలకున్న విలువేపాటిదన్నది పట్టించుకోకుండా.. కేవలం తమ పేర్లకు ముందు, వెనుకాల డిగ్రీలు వేసుకునే అవకాశం కలుగుతోందన్న లోకాతిశయంతో మనలో అనేకులు ఆ యా బైబిల్ కాలేజీలు, యూనివర్సిటీలకు సర్టిఫికెట్ల కోసం పరుగులు తీస్తున్నారు. అలాంటి వారిలో తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖులుగా చెప్పుకునేవారు, టివిల్లో ప్రసంగాలు చేస్తున్నవారూ ఎందరో ఉన్నట్లు మా దృష్టికొచ్చింది. ఏ కాలేజీ లేక యూనివర్సిటీ ఎవరెవరికి డాక్టరేట్లు, డిగ్రీలు ఇచ్చింది? బిషప్, రెవరెండ్లు, బిరుదులు పొందిన వారి పరిస్థితేంటి? అలా ప్రతి విషయంపైనా 'క్రైస్తవనాడు' దృష్టిసారిస్తోంది.

అనవసరపు ఆర్భాటాన్ని, లోకాతిశయాన్ని వదిలి తమ పేర్లకు ముందు, వెనుక సేవకు ఏమాత్రం ఉపయోగకరం కాని డాక్టరేట్లు, డిగ్రీలు, బిషప్, రెవరెండ్, బిరుదులు తదితర వాటిని తొలగించుకుంటే మంచిదని సేవాభారం కలిగిన ఎందరో హితవుపలుకుతున్నారు. హితోక్తులు వినుట శ్రేయస్కరం అని 'క్రైస్తవనాడు' అనేక సందర్భాల్లో ప్రచురిస్తుంటుంది. దాన్ని ఈ సందర్భానా మరోసారి గుర్తుచేస్తున్నాం. కొందరు ఇంతకు మునుపు 'క్రైస్తవనాడు'లో ప్రచురించబడిన ఇందుకు సంబంధించిన వార్తను బట్టి తమ పేర్లకు ముందున్న డాక్టరేట్ తదితర వాటిని తొలగించుకున్నారు. ఆ సంగతి వారి ప్రచురణల్లోను, పోస్టర్లలోను కనబడుతుంది. అలాంటి వారందరికీ ఈ సందర్భాన 'క్రైస్తవనాడు' ద్వారా అభినందనలు తెలుపుతున్నాం.

**పనికిమాలిన డాక్టరేట్లు, డిగ్రీలు, బిషప్, రెవరెండ్, బిరుదులు తదితర లోకాతిశయాన్నిచ్చే వాటని తొలగించండన్న అనేకుల కోరికను మన్నించి తొలగించుకున్నవారెవరో, తొలగించుకోకుండా వాటియందే అతిశయించువారెవరో.. తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లలో పాఠకులు చూడగలరు. అలాగే లోకాతిశయానికై వెంపర్లాడేవారిని ఆకట్టుకొని తమ పబ్బంగడుపుకుంటున్న బైబిల్ కాలేజీలు / యూనివర్సిటీల వ్యవహారాలేంటో తెలిపేందుకు ఏమాత్రం సంకోచించం.. వెనుదీయం. అందు తన మన తేడాలుండవు.**

## డాక్టరేట్ అంత సుళువా?!

ఈమధ్య కాలంలో ఇతరులనేకులు – ఏం బ్రదర్ మీ క్రైస్తవుల్లో ప్రతి ఇంటిలో 'డాక్టర్లు' ఇద్దరు ముగ్గురు పైనే ఉంటున్నారు. మీలో 'డాక్టరేట్' పొందటం అంత సుళువా అంటూ ప్రశ్నిస్తున్నారు. లోకాన, మనలోనూ అందుకు తగ్గ చర్చలు జరుగుతున్నాయనీ తెలుస్తోంది. అవును మరి, లోకాన ఏ యూనివర్సిటీ వారి నుంచైనా ఓ డాక్టరేట్ పొందాలంటే ఎంత కష్టతరమో? ఆలోచించాలి!

**క్రైస్తవులకున్న 'డాక్టరేట్లు', బిషప్, రెవరెండ్లు తదితర వాటిని బట్టి లోకాన జరిగే చర్చవల్ల యేసునామం దూషింపబడకూడదన్న అనేకుల ఆసక్తే మీకిలా తెలుపుతున్నాం. ఆ యా డిగ్రీలు (పనికిమాలినవి) పొంది తమ పేర్లకు ముందు వాటిని పెట్టుకొని అతిశయిస్తున్న వారెవరో ఇది చదివిన మీకు చూడాలని అనిపిస్తోందా? త్వరలో చూద్దురుగాని.** – బ్రదర్ వైకెయార్.

# ఓఫీర్ 'హైందవ క్రైస్తవం' పుస్తకం.. అవాస్తవాల పుట్ట!



❑ గత కొన్నేండ్లునుంచి తన బోధలు.. రాతలపై విమర్శలొచ్చినా పట్టించుకోని ఓఫీర్

❑ 'క్రైస్తవనాడు' ఆ యా విషయాలను ప్రచురించడంతోనే స్పందించిన ఓఫీర్ మరియు వారి అనుచరగణం – 'ఓఫిరిస్టులు'

❑ తన ప్రసంగాల్లో.. 'క్రైస్తవనాడు' రాతలపై మొదట కొంత అనకూల ధోరణి కనబర్చి ఆపై ఆ రాతలను గురించి అనేక విమర్శలు.. తుదకు తిట్లు..

❑ గత కొన్నేండ్లనుంచి ఇస్లాం బోధకులతో డిబేట్‌కు సిద్దంకాకున్నా.. ఎట్టకేలకు హైందవులతో తన పుస్తకం 'హైందవ క్రైస్తవం' గురించి చర్చలకు సిద్ధపడిన ఓఫీర్.

❑ తొలి విడత చర్చలు సఫలీకృతం చేసుకున్న 'హిందూ ధర్మాచార్య ప్రతిష్టాన్' సభ్యులు.

❑ 'హైందవ క్రైస్తవం' పుస్తకంలోగల అసత్యాలను వెలికితీసేందుకు జరిగే 'డిబేట్' డేట్ల కోసం ఎదురు చూస్తున్న హైందవ వక్తలు.. పండితులు.. క్రైస్తవులు!

❑ 'హిందూ ధర్మాచార్య ప్రతిష్టాన్' తరపున వాదనకు పుట్టా సురేంద్రబాబును వారు ఎన్నుకుంటే.. ఆయనతో డిబేట్‌కు ఓఫీర్ సమ్మతించలేదని, అందుక్కారణం.. ఆయన నాస్తికులన్న భావం ఓఫీర్ కలిగుండడమే అని తెలుస్తోంది.

ఏదేమైనా ఇష్టానుసారంగా ఇతరుల గ్రంథాలను తమ పబ్బం గడుపుకునేందుకు వాడుకునే వారికి ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు ఓ హెచ్చరికే! అలాంటి రచనలతో తమ ఆధిక్యతలను కనబర్చాలనుకునేవారి ఆటలు ఇకపై సాగవు అంటున్న వారెక్కువగుట ఎంతైనా హర్షించదగిన పరిణామంగా భావిస్తున్నారు అనేకమంది క్రైస్తవులు. దేవుని వాక్యంలో ఆసక్తిగలిగిన, ప్రకటిస్తున్న వారు మాత్రం 'ఇతర గ్రంథాల్లో క్రీస్తు' అని బోధించువారిని తప్పుపడుతూనే ఉన్నారు. వేదాలు, పురాణాలు తదితర పుస్తకాల్లో యేసు అంటూ అనవసరంగా పుస్తకాలు రాసి ఇతరులయొద్ద యేసు నామానికి అవమానం తెచ్చేట్లు ప్రవర్తిస్తున్న వారికి బుద్ధి చెప్పేందుకే దేవుడు హైందవసోదరుల్ని లేపారని భావిస్తున్న వారూ క్రైస్తవుల్లో చాలామందే ఉన్నారు. ఈ సంగతులకు ముగింపు ఎలా ఉండనుందో వేచి చూడాల్సిందే!

**ఓఫీర్ రాసిన పుస్తకాల్లోనున్న దుర్బోధలపై ఒక్కొక్కటిగా వివరణలు రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో పాఠకులకు అందించనున్నాం. చదవండి.. సత్యాసత్యాలు ఎరగండి.. సత్యాన్నే ఆశ్రయించండి!**

**దేవుని కంటే, ఆయన కుమారుడు.. మన రక్షకుడైన యేసు కంటే ఏ బోధకుడు లేక బోధకురాలు గొప్పవారు కాదన్న వాక్యాసక్తిపరుల హితవు వినాలని కోరుతున్నాం. *'యేసే మన గురువు.. నాయకుడు'*.. ఈ లోకాన మరెవ్వరూ కాదు.. కారాదని వాక్యంలో పట్టున్నవారు ఖండితంగా చెబుతున్నారు. అవునో కాదో ఆలోచించండి! అవునంటే అందుకు విరుద్ధంగా ప్రవర్తించే క్రైస్తవ బోధకులను ఖండించండి. అలాగే 'క్రైస్తవనాడు'లో అందుకు సంబంధించినరాతల్ని బలపర్చండి.. మాకోసం ప్రార్థించండనీ మనవి చేస్తున్నాం.**

**రంజీత్ ఓఫీర్ రాసిన హైందవ క్రైస్తవం తదితర పుస్తకాలపై రేగుతున్న చర్చలను, అందున్న వాక్య వ్యతిరేక సంగతులను తెలిపేందుకు మరికాస్త సమయం తీసుకొని ఆ తర్వాత దినాల్లో వెల్లడించండని అనేకులు మమ్మల్ని కోరుతున్నారు. అందుక్కారణం - ఓ మూడు నెలల వరకు ఆయన అమెరికాలో ఉండుటయేనట! అందువల్ల మేము కూడా మా వివరణలు ప్రచురించేందుకు అప్పటివరకు వేచిచూసే అవకాశం ఉంది. అప్పటివరకు ఆయన రాసిన కొన్నింటిపై మాత్రం మా వివరణలు ఉంటాయని తెలుపుతున్నాం - బ్రదర్ వైకెయార్.**

## కరుణాకర్ సుగ్గున రచన
# 'క్రైస్తవులు దాచిపెడుతున్న బైబిల్ దేవుని నిజస్వరూప స్వభావాలు'
### పుస్తకంలో ప్రశ్నలకు సమాధానాలు రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో

దేవుని వాక్యంలో ఆసక్తితో బ్రతుకుతూ, సమాజ హితవునేకోరే క్రైస్తవులను పరిగొల్పేట్లు, దేవుని గురించి మరిన్ని లోతైన విషయాలను తెలుసుకుని, సమాజానికి తెలిపే అవకాశాన్ని కల్పించిన విధంగా పుస్తకరచన చేసిన ఒకప్పటి క్రైస్తవుడు.. ఇప్పుడు హిందువునని చెప్పుకొంటున్న కరుణాకర్ సుగ్గున గార్కి ఈ సందర్భాన వందనాలు తెలుపుతున్నాం. మీరు రాసిన **'క్రైస్తవులు దాచిపెడుతున్న బైబిల్ దేవుని నిజస్వరూప స్వభావాలు'** పుస్తకంలో లేవనెత్తిన ప్రశ్నలు మా పరిశీలనలో.. మాలో చాలామందికి తట్టనివి. వాటిని మీ ద్వారాను వెలుగులోకి తెచ్చి, వాటికి జవాబుగా దేవుని మాటల్లోగల సత్యాన్ని సమాజానికి తెలిపే అవకాశాన్ని 'క్రైస్తవనాడు' పేపరుకూ కలిగించిన 'దేవునికి స్తోత్రము' చెబుతున్నారు ఈ సంగతులెరిగిన వాక్యాసక్తిపరులు.

**'క్రైస్తవులు దాచిపెడుతున్న బైబిల్ దేవుని నిజస్వరూప స్వభావాలు'** పుస్తకంలో సంధించిన ప్రశ్నలకు జవాబులిస్తూ సాగే వాక్యానుసార వివరణలు తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లలో !

– బ్రదర్ వైకెయార్

# సువార్తలకు గడ్డుకాలం?!

క్రైస్తవులు డినామినేషన్ల బేధం లేకుండా చేసేది సువార్త. ఆ యా ప్రాంతాల్లో సువార్త చేసేటప్పుడు ఎవరిష్టానుసార పద్దతుల్లో వారు చేసేవారన్నది మనకు తెలిసిన నిజం. అయితే, ప్రస్తుతకాల పరిస్థితులు అందుకు అనుకూలంగా లేవన్నది గుర్తించాలి. అలాగే ఇష్టానుసార సువార్తలకు గడ్డుకాలం దాపురించిందన్నది కొన్నిచోట్ల స్పష్టంగా కనబడుతోంది. హైందవసోదరులు పరిశుద్ధగ్రంథంలో అసంబద్దాలు అంటూ రచనలు చేస్తున్నారు. ప్రశ్నలతో సువార్తలకొచ్చే క్రైస్తవుల్ని నిలబెట్టండని ప్రచారాలు ముమ్మరంగా చేస్తున్నారు. ఇన్నాళ్లు ఇష్టానుసారంగా (యేసు గురించిగాక) తమ గురించి.. యేసుని నమ్ముకుంటే తమ బతుకు ఇలా మారింది, అలా మారింది అంటూ సువార్తికులు చెప్పుకునే వారు. ఇక ఆ పప్పులు ఉడకవు. హైందవ సోదరుల ప్రశ్నలకు ధీటైన జవాబిచ్చే జ్ఞానంగలవారే సువార్తలు చేయాల్సిన రోజులివి జాగ్రత్తని మేల్కొల్పుటయేగాక అనవసర వివాదాలకు తెరతీయకండి అని హెచ్చరిస్తున్నారు వాక్యంలో పట్టున్నవారు. వాక్యానుసారంగా సువార్త చేసేవారికి ఏ ఆటంకం ఉండదని భరోసానిస్తున్నారు వాక్యంలోపట్టున్నవారు.

# అధికార దాహము

చాలా మంది అధికారము కొరకైన దాహము; పదవుల కొరకైన వ్యామోహము, అన్నిటిమీద పెత్తనము కావాలనే కోరిక; గొప్పతనము, గుర్తింపు కావాలని వాటి కొరకు ప్రాకులాడు తుంటారు. అధికారము, గొప్పతనము హెచ్చు దేవుని వలననే కలుగుతాయి. అందుకే విశ్వాసి అధికార దాహము తొలగించుకోవాలి. మన జీవితముల ద్వారా దేవుని నామమునకు మహిమ కలగాలి. పౌలు భక్తుడు – నేనేమై యున్నానో అది దేవుని కృపయై యున్నాను అని అంటున్నాడు. ఈ రోజున నీకు మంచిపేరు, గొప్ప స్థానము కలిగియుంటే అది దేవుని మహా కృపద్వారా లభించిందని దేవుని మహిమపరచాలి. కొందరు ఎప్పుడూ ఆ గొప్ప వారిలాగా ఈ గొప్పవారిలాగా ఉండాలని ఆశిస్తారు. నీవు ఎవరిలాగానో ఉండాలని ఆశించకుండ దేవుడు నిన్ను ఏ స్థితిలో నుండి పిలిచాడో ఆ స్థితిలో ఉండి దేవుని చిత్తము నెరవేరుస్తున్నప్పుడు తగిన సమయమందు దేవుడు నిన్ను హెచ్చిస్తాడు. అధికారము, ఘనత దేవుని వలననే కలుగుతుంది.

**"తూర్పునుండియైనను పడమటినుండియైనను అరణ్యమునుండియైనను హెచ్చుకలుగదు. దేవుడే తీర్పుతీర్చువాడు ఆయన ఒకని తగ్గించును ఒకని హెచ్చించును."** –కీర్తనలు 75:6,7.

ప్రమోషన్, అధికారము, గొప్పతనమనేవి తూర్పు, పడమర, దక్షిణము నుండి రాదుగాని ఉత్తర దిక్కునుండి అంటే దేవుడుండే సభా ర్వతము నుండే నీకు హెచ్చుకలుగుతుందని కీర్తనకారుడు అంటున్నాడు.

**"యెహోవా నా హృదయము అహంకారము గలది కాదు నా కన్నులు మీదు చూచునవి కావు నాకు అందనివాటియందైనను గొప్పవాటియందైనను నేను అభ్యాసము చేసికొనుట లేదు. నేను నా ప్రాణమును నిమ్మళపరచుకొనియున్నాను. సముదాయించు కొనియున్నాను. చనుపాలు విడిచిన పిల్ల తన తల్లియొద్దనున్నట్లు చనుపాలు విడిచిన పిల్లయున్నట్లు నా ప్రాణము నా యొద్ద నున్నది. ఇశ్రాయేలూ, ఇది మొదలుకొని నిత్యము యెహోవా మీదనే ఆశపెట్టుకొనుము."** –కీర్తన 131:1–3.

చంటిబిడ్డకు ఆకలివేసినప్పుడు ఏడుస్తుంది. వెంటనే తల్లి బిడ్డను ఒడిలోకి తీసికొని పాలు ఇవ్వగానే కడుపునిండా పాలు త్రాగి తల్లి ఒడిలో హాయిగా నిద్రిస్తుంఇ. అలాగే దేవుని బిడ్డలు నిశ్చలముగా ఉండాలి. నాకు అందనివాటియందు నేను అభాసము చేయకుండ నా ప్రాణము సముదాయించుకొని చనుపాలు విడిచిన బిడ్డ తల్లియొద్దనున్నట్లు నేను నిత్యము దేవుని మీద ఆశపెట్టుకొని నిమ్మళముగా ఉన్నానని కీర్తనకారుడు అంటున్నాడు. విశ్వాసులు అందని వాటికొరకు ఆశపడకుండ దేవుని మీద ఆధారపడి ఏ కలవరము లేకుండా నెమ్మదిగానున్నప్పుడు తగిన కాలములో ఆయన నిన్ను హెచ్చిస్తాడు. నీవు అధికారము కొరకు ప్రాకులాడినంత మాత్రమున అది నీ యొద్దకు రాదు నీ హృదయములో అహంభావము ఉండకూడదు. అధికార దాహముంటే తొలగించుకోవాలి.

**"ఏడ్చువారితో ఏడువుడి; ఒకనితో నొకడు మనస్సుకలిసి యుండుడి. హెచ్చువాటియందు మనస్సుంచక తగ్గువాటియందు ఆసక్తులై యుండుడి."** – రోమా 12:16.

కొందరు ఎప్పుడు గొప్పవాటినే వెదకుతుంటారు గాని హెచ్చువాటియందు మనస్సుంచక తగ్గువాటి యందు ఆసక్తులైయుండుడని అపొ. పౌలు రోమీయులకు వ్రాస్తున్నాడు. కొందరు తామే గొప్పవారమనే గర్వముతో తమకంటే తక్కువ స్థితిలో ఉన్నవారితో మాట్లాడరు. అట్టివారితో కలువకుండ, సహవాసము చేయకుండ ఉంటారు. కాని పౌలు భక్తుడు – ఏడ్చువారితో ఏడువుడి; ఒకనితో ఒకడు మనస్సు కలిగి యుండమని ఉపదేశిస్తున్నాడు. యేసుప్రభువు – పరలోకములో తండ్రితోకూడ ఉండే ఆ గొప్ప భాగ్యమును విడిచిపెట్టి తన్ను తాను రిక్తునిగా చేసికొని శరీరధారిగా వచ్చి పాపులమైన మన రక్షణార్థము సిలువలో మరణించాడు. ఆయన మూడున్నర సంవత్సరాల పరిచర్యలో కుంటివారిని, గ్రుడ్డివారిని, కుష్ఠరోగులను స్వస్థపరచాడు. పరిసయ్యులు, యాజకుల వంటి గొప్పవారితో కాక దీనులతో సహవాసము చేశాడు. ప్రభువే మనకు మంచి మాదిరిగా ఉన్నాడు. ఆయన ఏనాడు గొప్పతనమును వెదకలేదు. మరణము పొందుంతగా అనగా సిలువ మరణము పొందునంతగా తన్నుతాను తగ్గించుకొన్నందున అన్ని నామముల కంటే పై నామము ఆయనకు అనుగ్రహింపబడింది. ప్రతి మోకాలు ఆయన నామములో వంగునట్లు ప్రతి నాలుక ఆయన నామము మహిమ పరచునట్లు తండ్రియైన దేవుడు యేసుప్రభువును హెచ్చించాడు (ఫిలిప్పీ 2:5–11). అందుకే క్రీస్తు యేసుకు కలిగిన మనస్సు కలిగియుండాలి. అధికారము, గొప్పతనము కొరకు ఆరాటపడకుండ దేవుడు నిన్నే స్థితిలో ఉంచాడో ఆ స్థితిలో దేవుని మహిమపరుస్తు, దేవుని చిత్తము నెరవేర్చాలి. ఆయన బలిష్ఠమైన రెక్కల క్రింకు వచ్చి నిన్ను నీవు తగ్గించుకొన్నప్పుడు తగిన సమయమందు దేవుడు నిన్ను హెచ్చిస్తాడు. నీవేమైయున్నావో ఆయనకు తెలుసు; నిన్నెందుకు పిలిచాడో అది ఏవునికి తెలుసు అందుకే దేవుని మీద ఆశపెట్టుకొని నెమ్మదిగా ఉండడము నేర్చుకోవాలి.



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైదరాబాద్)

**"కొండొక కోతి చెట్టు కొనకొమ్మ మీద నుండ క్రింద గండ భేరుండ సింహ నికురంబులుండవే!!**

కోతి చెట్టుకొన కొమ్మ మీద కూర్చుంది. చెట్టు క్రింద ఏనుగు, సింహము, పులి వంటి జంతువులు కూర్చుని ఉన్నాయి. అన్నిటికంటే చిన్నదైన కోతి చెట్టుకొమ్మ మీద కూర్చున్నంత మాత్రమున, అది క్రిందనున్న ఏనుగు, సింహము వంటి జంతువుల కంటే గొప్పదని అర్థమా? క్రింద ఉన్నా పైన ఉన్నా దేని విలువ దానికుంటుంది. అందుకే విశ్వాసి ఎప్పుడు తాను ఇతరుల కంటె గొప్పవాడనని అనుకోకుండా దేవుడు నిన్నెక్కడ ఉంచాడో అక్కడ నిన్ను నీవు తగ్గించుకొని యుండాలి. తగిన కాలమందు దేవుడు నిన్ను హెచ్చిస్తాడనే విశ్వాసము గలిగి నిరీక్షించాలి.

నీవు ఎప్పుడూ అధికారము కావాలని, అందరికంటే నేనే గొప్పవాడిగా ఉండాలని ఆశించకూడదు. అది అపవాది లక్షణము. సాతానుడు అలాగే దేవునితో సమానునిగా ఎంచుకొని గర్వించి పడిపోయాడు. అధికార దాహము నీలో ఉంటే అది నీకు ముప్పు తెస్తుంది. నీ ఆత్మీయ జీవతమును పతనము చేస్తుందని గ్రహించి అధికార దాహము నీ హృదయములో నుండి తొలగించుకోవాలి.

**"అహంకారులై యుండకుడని అహంకారులకు నేను ఆజ్ఞ ఇచ్చుచున్నాను – కొమ్ము ఎత్తకుడి, ఎత్తుగా కొమ్ము ఎత్తకుడి పొగరుపట్టిన మాటలాడకుడి అని భక్తిహీనులకు నేనే ఆజ్ఞ ఇచ్చుచున్నాను."**
– కీర్తనలు 75:4,5

క్రొవ్విన ఎద్దు ఏ విధముగా కొమ్ములు పైకెత్తి మెడచాచి. హుంకరిస్తు ప్రపంచమును అణచివేస్తానన్నట్లు పరుగుతీస్తుందో అలాగున అహంకారులై పొగరుపట్టిన మాటలు మాట్లాడవద్దని కీర్తనకారుడు భక్తిహీనులకు ఆజ్ఞాపిస్తున్నాడు. విశ్వాసి మాటలు ఎప్పుడూ మృదువుగా, కృపాసహితముగా ఉప్పువేసినట్లు రుచికరముగా ఉండాలి. పొగరుపట్టిన మాటలు గర్వపు మాటలు మాట్లాడితే దేవుడు నీ కొమ్ము విరిచేస్తాడు. అందుకే అణకువ కలిగి యుండాలి. అప్పుడు దేవుని దయచేత నీ కొమ్ము హెచ్చింపబడుతుంది. క్రొత్త తైలముచేత అంటబడతావు. నీ హృదయములో ఉన్న అహంకారము తొలగించుకోవాలి. దేవుడే ఒకరిని హెచ్చిస్తాడు, ఒకరిని తగ్గిస్తాడు. ఘనతా ప్రభావములు ఆయన సన్నిధిలో ఉన్నాయనే జ్ఞానము కలిగియుండాలి.

**"ఆ కాలమున శిష్యులు యేసునొద్దకు వచ్చి, పరలోక రాజ్యములో ఎవడు గొప్పవాడని అడుగగా, ఆయన యొక చిన్నబిడ్డను తనయొద్దకు పిలిచి, వారి మధ్యను నిలువబెట్టి యిట్లనెను. మీరు మార్పునొంది బిడ్డలవంటి వారైతేనే గాని పరలోకరాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ బిడ్డవలె తన్నుతాను తగ్గించుకొనువాడెవడో వాడే పరలోక రాజ్యములో గొప్పవాడు."** – మత్తయి 18:1–4

పరలోక రాజ్యములో ఎవరు గొప్పవారని శిష్యులు యేసు ప్రభువును అడిగినప్పుడు – మీరు మార్పునొంది చంటిబిడ్డలవలె పవిత్రముగా ఉండి, మిమ్మును మీరు తగ్గించుకుంటే అట్టివారే పరలోకములో గొప్పవారని యేసుప్రభువు చెపుతాడు. గొప్పవాడుగా ఉండగోరువాడు అందరికి పరిచారము చేస్తు దాసుడిగా ఉండాలంటాడు. చంటిబిడ్డలు నిర్మలమైన మనస్సు కలిగియుంటారు. వారిలో ఈర్ష్య, అసూయ, ద్వేషము, పగ అనేవి ఉండవు. అలాగే విశ్వాసి చంటిబిడ్డవలె నిర్మలమైన మనస్సాక్షి కలిగి తన్ను తాను తగ్గించుకొన్నప్పుడు దేవుడు హెచ్చిస్తాడు. అధికార దాహం, పెత్తనము కోరడము, గొప్పతనము ఆశిస్తు అందరూ తననే మెచ్చుకోవాలనుకొనే స్వభావము నీలోనుండి పూర్తిగా తొలగించుకోవాలి. అట్టి ఆలోచనలు యేసు నామములో బంధించాలి.

అధికార దాహమున్న చోట మత్సరము, వివాదము ప్రతి నీచకార్యముంటుంది. అందుకే సంఘములలో గొడవలు, కుటుంబములో గొడవలు. నేనే అందరి కన్నా గొప్పవాడిని అనే భావము ఉండకూడదు. సిలువలో వ్రేలాడుతున్న యేసుప్రభువును నిదానించి చూడు ఆయన తగ్గింపు, సమర్పణ, త్యాగము, విధేయతతో తండ్రియైన దేవుని చిత్తమును సంపూర్ణముగా నెరవేర్చాడు. విశ్వాసులు ఇవన్నీ నేర్చుకోవాలి. అధికారము ఐశ్వర్యము వెంట పరుగెత్తకు. తృణప్రాయమై నశించువాటి యందు దృష్టి నిలుపక నిత్య జీవమునకు వారసుడవటానికి, భళా నమ్మకమైన మంచి దాసుడా అని ప్రభువు ప్రశంసించాలని ప్రయాసపడాలి. ప్రభువు మెచ్చుకొనువాడు ధన్యుడు.

కుటుంబములో భార్యా భర్తలు నీవెంత, నేనెంత అంటే ఆ కాపురము నిలువదు. కుటుంబము నిలబడాలంటే ఒకరిని ఒకరు గౌరవిస్తూ, క్షమిస్తూ, ప్రేమిస్తూ త్యాగము వహించుచు తగ్గించుకోవాలి. యేసు ప్రభువు యొక్క స్వభావము కలిగియుండాలి. గొప్పవాటిని వెదికినంత మాత్రమున గొప్ప వాడవు కావు గాని నిన్ను నీవు తగ్గించుకొని యున్నప్పుడే గొప్పవాడవు అవుతావు. ప్రభువు శిష్యులతో – మనుష్య కుమారుడు పరిచర్య చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము పెట్టుటకు వచ్చానని చెపుతాడు. ఆయన మూడున్నర సంవత్సరాలు శిష్యులతో ఉన్నప్పుడు వారు ఏ విధముగా జీవించాలో వారికి అనేక ఉపమానములతో విశదముగా బోధించాడు.

**"పిలువబడినవారు భోజనపంక్తిని అగ్రపీఠములు ఏర్పరచుకొనుట చూచి ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను – నిన్నెవరైనను పెండ్లివిందుకు పిలిచినప్పుడు అగ్రపీఠము మీద కూర్చుండవద్దు; ఒకవేళ నీకంటె ఘనుడు అతనిచేత పిలువబడగా నిన్నును అతనిని పిలిచినవాడు వచ్చి – ఇతనికి చోటిమ్మని నీతో చెప్పును, అప్పుడు నీవు సిగ్గుపడి కడపటి చోటున కూర్చుండ సాగుదువు. అయితే నీవు పిలువబడినప్పుడు, నిన్ను పిలిచినవాడు వచ్చి – స్నేహితుడా, పైచోటికి పొమ్మని నీతో చెప్పులాగున నీవు పోయి కడపటి చోటున కూర్చుండుము; అప్పుడు నీతో కూడ కూర్చుండువారందరి యెదల నీకు ఘనత కలుగును. తన్నుతాను హెచ్చించుకొను ప్రతివాడును తగ్గింపబడును; తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింప బడునని చెప్పెను."** – లూకా 14:7–11

విందులలో ఎలా ప్రవర్తించాలో కూడ శిష్యులకు ఉపదేశించాడు. నిన్ను నీవు గొప్పగా యెంచుకొని అగ్రపీఠములు కోరుకోవద్దు. తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడును; తగ్గించుకొనువాడు హెచ్చింపబడునని బోధిస్తున్నాడు. గొప్ప స్థానము కోరడము, అందరూ నిన్ను గుర్తించాలని అనుకోవడము మానుకోవాలి.

**"సీమోనను ఒక మనుష్యుడు లోగడ ఆ పట్టణములో గారడీచేయుచు, తానెవడో యొక గొప్పవాడని చెప్పుకొనుచు, సమరయ జనులను విభ్రాంతిపరచుచుండెను. కొద్దివాడు మొదలుకొని గొప్పవాని మట్టుకు అందరు – దేవుని మహాశక్తి యనబడిన వాడు ఇతడే అని చెప్పుకొనుచు అతని లక్ష్యపెట్టిరి."** – అపొ. కార్య. 8:9,10

గారడీ సీమోను తానే గొప్పవాడనని చెప్పుకుంటున్నాడు. ఇతరులు నీ గొప్పతనము తెలుసుకొని గొప్పవాడవని చెప్పాలి గాని సొంతగా నిన్ను నీవు గొప్ప చేసికోకూడదు. గారడీవాడైన సీమోను దేవుని యొక్క మహాశక్తి అని ప్రజలనుకుంటున్నారు. ఫిలిప్పు భక్తుడు దేవుని రాజ్యమును గూర్చి, యేసు నామమును గూర్చి, రక్షణ సువార్తను బోధించగానే అనేకులు వాక్యమునంగీకరించి బాప్తిస్మము పొందారు. అపొస్తలులైన పేతురు, యోహాను భక్తులు వారిమీద చేతులుంచి ప్రార్థించినప్పుడు పరిశుద్ధాత్మను పొందారు. అనేకమైన సూచక క్రియలు మహత్కార్యములు యేసునామములో జరిగించడము చూచిన గారడీ సీమోను ఈ వ్యాపారమేదో బాగుంది, ఈ పరిశుద్ధాత్మ శక్తి నాకు కావాలి అని అపొస్తలుల పాదముల యొద్ద వెండి బంగారమును పెట్టి నేను కూడ ఈ పరిశుద్ధాత్మను పొందునట్లు నా కొరకు ప్రార్థన చేయుమని పేతురు యోహానులను అడుగుతాడు. వాని హృదయములో ఉన్న దురుద్దేశమును పేతురు గ్రహించి – నీ హృదయము దేవుని యెదుట సరిగా లేనందున పరిశుద్ధాత్మలో నీకు పాలుపంపులు లేవు కాబట్టి యీ నీ చెడుతనము మానుకొని మారుమనస్సు పొంది ప్రభువును వేడుకొనుమని గద్దిస్తాడు.

**"అందుకు పేతురు – నీవు ద్రవ్యమిచ్చి దేవుని వరము సంపాదించుకొందునని తలంచు కొనినందున నీ వెండి నీతోకూడ నశించునుగాక. నీ హృదయము దేవుని యెదుట సరియైనది కాదు గనుక యీ కార్యమందు నీకు పాలుపంపులు లేవు. కాబట్టి యీ నీ చెడుతనము మానుకొని మారుమనస్సు నొంది ప్రభువును వేడుకొనుము;"** – అపొ.కా. 8:20–22

గారడీ సీమోను డబ్బుతో పరిశుద్ధాత్మను పొంది ప్రజలందరిలో గొప్పవాడిగా గుర్తింపు పొందుతూ డబ్బు సంపాదించాలనుకొన్నాడు. కాని హృదయములను పరిశోధించే దేవుడు పేతురులోనున్నాడు గనుక అతని ఉద్దేశములు సరిగా లేవని గద్దిస్తాడు. దైవకార్యములు చేయాలంటే నీ ఉద్దేశములు దేవుని ఎదుట సరిగ్గా ఉండాలి. అప్పుడే దేవుని కార్యములో నీకు పాలు ఉంటుంది. విశ్వాసి ఎప్పుడూ నిర్మలమైన మనస్సాక్షి కలిగి ప్రోక్షింపబడిన హృదయము గలిగి యుండాలి. పరిశుద్ధాత్మశక్తి పొంది నశించిపోతున్న ఆత్మలను రక్షించాలి. దేవుని నామము నీ ద్వారా మహిమ పరచబడాలి. పాపులను పరిశుద్ధ మార్గములోకి నడిపించాలి. అంతేగాని నీవేదో గుర్తింపు

**మీకు తెలుసా!**
- క్రీపూ. 500 - క్రీ.శ.15వ శతాబ్దం వరకు అంధయుగంగా పరిగణిస్తారు.
- భూమిపై జీవం పుట్టుక క్రీపూ. 3500 మిలియన్ సంవత్సరాల క్రిందట జరిగిందట!

Living Word Theological College

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"

Bishop Dhanraj Kota, Chairman, LWT College.



LIVING WORD Theological College
Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

Offers
Bachelor of Theology
2 Years Residential Course

Qualifications
Born Again & Inter Pass

Contact for
Application & Prospectus

# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com

Director : Rev.Dr.Dhanraj Kota
9849272313

PARTNERING WITH YOU
IN PURSUING YOUR CALL



ప్రొఫెసర్ పి.శామ్ కుమార్ 9 666 444 222
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో

నిరీక్షణ టి.వి.లో
ప్రతిరోజు మధ్యాహ్నం
1:30 ని॥ లకు

వాక్యాన్వేషణ
కార్యక్రమాన్ని చూడండి!

# తెలంగాణ లో బ్రదర్ వైకెయార్ వాక్య సందేశాలు





సదాశివపేటలో మే 8,9 తేదీల్లో జరిగిన 'నీకంటే గొప్ప ఎవరు?' సువార్త సభల్లో..



తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా ఆరూర్ గ్రామంలోగల క్రీస్తు సాక్షి సంఘం 17వ, వార్షికోత్సవంలో సంఘ పాస్టర్ సూర్యప్రకాశ్, పాస్టర్ ఆశారాజ్, పాస్టర్ ప్రేమ్ కుమార్ తదితరులతో..



పైడిగుమ్మల్ గ్రామంలో మోహన్, సంపూర్ణల పెళ్లిలో...



చిరంజీవి రేవంత్ పుట్టినరోజు సందర్భాన సంఘ కాపరి బ్రదర్ ప్రేమ్ కుమార్‌తో



ఫుగట్‌నగర్ సిస్టర్ స్వప్న ఏర్పాటుచేసిన కూడికలో...



## కంఫర్ట్ హౌస్ ఆఫ్ ప్రేయర్ లో ఘనంగా విబిఎస్



సంగారెడ్డి, తెలంగాణ

ఇన్‌సెట్‌లో రేచల్ ఆలీస్ ఫిల్‌బర్ట్

పిల్లలతో సేవకురాలు రేచల్ ఆలీస్ ఫిల్‌బర్ట్



పిల్లలకు మెడికల్ చెకప్ దృశ్యం



విబిఎస్ లో పాల్గొన్న పిల్లలు



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.